01ATP06F_01ATP06F.qxd 06-03-2025 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 07 మార్చి 2025 పేజీలు : 04

వాల్మీకి (బోయ)లను ఎస్టీ జాబితాలో చేర్చండి

అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్ మార్చ్ 06 ప్రభతవార్త: రాయలసీమలో కనీసం జీవనం గడవ డానికి ఇబ్బంది పడుతూ అత్యంత వెనుకబడిన వాల్మీకి (బోయ) కుల స్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పుట్ట పర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లారు. శాసనసభ సమావేశాల సందర్భంగా గురువారం అసెంబ్లీలో జరిగిన జీరో అవర్‌లో వాల్మీకి వెనుకబాటుతనంపై ప్రస్తావిస్తూ వారిని ఎస్టీ జాబితాలోకి కేంద్ర ప్రభుత్వం చెర్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సభ ద్వారా విన్నవిం చారు. రాష్ట్రంలో ఉన్న వాల్మీకి బోయ కుటుంబాల వారు రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగ పరంగా మరియు అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని అలాంటివారు చాలామంది ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలసలు వెళ్లారని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకొచ్చారు కనీసం వీరిని ఎస్టీ జాబితాలోకి చేరిస్తే వారి జీవన ప్రమాణాలు ఆర్థిక స్థితిగతులు మెరుగవ్రతాయని తెలి పారు రాష్ట్రంలో తూర్పు పశ్చిమ శ్రీకాకుళం విజయ నగరం ప్రాంతాల్లో ఉన్న వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నారని రాయలసీమలో ఉన్న వాల్మీకి బోయ కుటుంబాలు బీసీ జాబితాలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వెల్లడించారు. అదేవిధంగా పక్కన ఉన్న కర్ణాటకలో వాల్మీకులు (బోయ) ఎస్టి జాబితాలో ఉన్నారని తెలిపారు. 2014 టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ఆలోచనతో సత్యపాల్ కమిటీ వేశారని తెలిపారు అంతేకాకుండా వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కోసం పంపారని అది ఇప్పటివరకు నెరవేరలేదని ఎమ్మెల్యే సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఉంద ని ఇప్పటికైనా వాల్మీకి బోయ కులస్తు లను ఎస్టీ జాబితాలోకి చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసు కుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు రాష్ట్ర మంత్రి అచ్చెం నాయుడు సమాధానం ఇస్తూ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అంశం చాలా మంచి విషయాన్ని అడిగారని మంత్రి అభినందించారు . ఇది గత టిడిపి హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి అప్పటి మంత్రి కాల్వ శ్రీనివాసులు ఢిల్లీలో ఈ విషయంపై అప్పటి కేంద్ర మంత్రులతో తీవ్ర ప్రయత్నాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు టిడిపి ఓడిపోయి వైసిపి అధికారంలోకి రావడంతో అది మరు గున పడింది అన్నారు. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం ఆ కులాన్ని ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ఎన్డీఏ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి వారి చిరకాల కోరిక నెరవేరేలా చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

రేపటితో హంద్రీనీవా ప్రధాన కాలువకు నీళ్లు బంద్

- ఇక హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు కసరత్తు
- 236 కోట్లతో కాలువ లైనింగ్ పనులు
- రెండు రీచ్‌లు చేజిక్కించుకున్న ఆర్‌విఆర్ విశాఖపట్నం
- రెండు రీచ్‌లు చేజిక్కించుకున్న విఎస్ఆర్ బెంగుళూరు
- కాలువ లైనింగ్ పనులపై రైతుల్లో అనుమానాలు
- భూ గర్భ జలాలు తగ్గుతాయని భయాందోళనలు

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగునీటి, తాగునీరు సౌకర్యాలను కల్పిస్తున్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు ఈ నెల 8వ తేది నుంచి అంటే శనివారం నుంచి నీళ్లు నిలుపుదల చేయనున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మాల్యాల వద్ద ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా కాలువకు నీరు విడుదల చేయడం అధికారులు నిలుపుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో హంద్రీనీవా ప్రధాన కాలువలో లైనింగ్ పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్ నుంచి హంద్రీనీవా ప్రధాన కాలువను లైనింగ్ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 216.3 కిలోమీటర్ నుంచి 400 కిలోమీటర్ల వరకు ప్రధాన కాలువ లైనింగ్ పనులను చేపట్టనున్నారు. 236 కోట్లతో లైనింగ్ పనులను చేపడుతున్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు అటు, ఇటు ముళ్లకంపలు తీసివేయడం, రహదారులను బాగు చేసుకోవడం తదితర కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టారు. కాలువకు నీరు నిలుపుదల చేసిన వెంటనే లైనింగ్ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారులు యోచిస్తున్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి జిల్లా సరిహద్దు వరకు లైనింగ్ పనులు చేయనున్నారు. 216.3 కిలోమీటర్ నుంచి 400 కిలోమీటర్ల వరకు చేపట్టబోయే లైనింగ్ పనులకు సంబంధించి 5 రీచ్‌లుగా విభజించారు. ఇందులో మూడు రీచ్‌లను విశాఖపట్నంకు చెందిన ఆర్‌విఆర్ అనే సంస్థ టెండర్లలో చేజిక్కించుకుంది. రెండు రీచ్‌లను బెంగుళూరుకు చెందిన విఎస్ఆర్ సంస్థ చేజిక్కించుకుంది. ఈ రెండు సంస్థలు లైనింగ్ పనులను చురుగ్గా చేపట్టాలన్న యోచనలో ఉన్నారు. ఏడాదిలోగా లైనింగ్ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యాలుగా నిర్దేశించినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులు చురుగ్గా చేపట్టాలన్న ఆలోచనలో గుత్తేదారులు ఉన్నారు. ఈ మేరకు హంద్రీనీవా అధికారులు కూడా కసరత్తు చురుగ్గా చేపడుతున్నారు. కాగా హంద్రీనీవా లైనింగ్ పనుల వల్ల భూ గర్భ జలాలు అడుగంటుతాయని, తద్వారా హంద్రీనీవా కాలువకు అటు ఇటు ఉన్న ప్రాంత రైతులు నష్టపోతారని ప్రతిపక్షాలు ఆందోళనలు, నిరసనలు చేస్తూ వస్తున్నాయి, రైతులతో సమావేశాలు కూడా వైసిపి, సిపిఐ, సిపిఎం నేతలు నిర్వహిస్తూనే ఉన్నారు. లైనింగ్ పనులు చేపడితే శ్రీ సత్యసాయి జిల్లాలో పెద్ద నష్టం జరుగుతుందని, భూ గర్భ జలాలు అడుగంటడంతో బోర్లలోకి నీరు రావడం తగ్గిపోతుందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు సంబంధించి హంద్రీనీవా ప్రధాన కాలువ వెళ్లే ప్రాంతాల్లో రైతుల్లో అనుమానాలు, భయాందోళనలు ఉన్నాయి. రాబోయే రోజుల్లో లైనింగ్ పనులు పూర్తి అయితే తమ ప్రాంతంలోని బోర్లలో నీరు తగ్గుతుందేమో, ఇప్పుడున్న తరహాలో నీటిని వాడుకోవడానికి వీలుండదేమోనని ఆందోళనలు ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా హంద్రీనీవా ప్రధాన కాలువ వెళ్లే ప్రాంతాల్లో రైతుల్లో అసంతృప్తి ఎక్కువగా ఉంది. లైనింగ్ పనులు చేస్తే రాబోయే రోజుల్లో తమకు నష్టం వాటిల్లుతుందేమోనని భయాందోళనలు వారిలో ఉన్నాయి. వైసిపి నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు సంబంధించి గతంలో పలు సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో టిడిపి నేత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా తనదైన శైలిలో మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లి హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనుల వల్ల తమ ప్రాంతంలో రైతుల్లో నెలకొన్న ఆందోళనలు తొలగించాలని అవసరమైన తూములు, డిస్ట్రిబ్యూటర్ల వ్యవస్థను ఎక్కువ చేసి చెరువులకు నీరొచ్చే విధంగా చూడాలని కోరిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో సిపిఐ, సీపీఎం నేతలు, రైతు సంఘాలు కూడా పలు సందర్భాల్లో హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అయినప్పటికీ జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అంటే 216.3 కిలోమీటర్ నుంచి 400 కిలోమీటర్ల వరకు హంద్రీనీవా ప్రధాన కాలువను లైనింగ్ పనులను చేపట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. రాజకీయ పార్టీలు, రైతు సంఘాల అభ్యంతరాలను పక్కన పెట్టి లైనింగ్ పనులకు పూనుకోవడం గమనార్హం. ఇదిలా ఉండగా హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులను పూర్తి చేస్తే ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగునీటి వ్యవస్థ మెరుగు పడుతుందని, లైనింగ్ పనుల వల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హంద్రీనీవా అధికారులు చెబుతున్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు లైనింగ్ పనులు చేసినప్పటికీ ఆయా ప్రాంతాల్లో ఎక్కడికక్కడ తూముల వ్యవస్థను ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా చెరువులకు నీరు వదులుతారని తద్వారా భూ గర్భ జలమట్టం పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత విడుతలో హంద్రీనీవా లైనింగ్ పనులు పూర్తి అయితే మళ్లీ విడతలో డిస్ట్రిబ్యూటర్లు, పిల్లకాలువ వ్యవస్థ పూర్తి అయి ఆయకట్టుకు కూడా నీరు విడిచేందుకు మెండుగా అవకాశాలు ఉంటాయని, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు హంద్రీనీవా ద్వారా మెరుగ్గా అందించేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని హంద్రీనీవా అ ధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనా హంద్రీనీవా ప్రధాన కాలువ వెంబడి అటు ఇటు ఉన్న రైతుల్లో మాత్రం అనుమానాలు, భయాందోళనలు వీడటం లేదు.

కాకమ్మ కథలు,కట్టు కథలు వద్దు సునితమ్మా

- పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చే ప్రయత్నం చేయి - రైతుల నోట్లోమట్టి కొట్టొద్దు
- వైఎస్ఆర్ 40 టీఎంసీల హంద్రీనీవా కాలువను తెచ్చారు..జగన్ దాన్ని 83 టీఎంసీలుగా చేశారు
- మేము పేరూరు డ్యాంకు నీళ్లిచ్చాం.. పిఏబిఆర్ నుంచి 90 కోట్లతో మంచి నీటి పైప్‌లైను పనులు తెచ్చాం
- ప్రజలకు సమాధానం చెప్పాలని రాప్తాడు వైకాపా సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, మార్చి 6 ప్రభాతవార్త

పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చే విషయంలో పరిటాల సునీత కాకమ్మ కథలు, కట్టు కథలు కట్టుబెట్టి నీళ్లు తీసుకొచ్చేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సూచించారు. త్వరలో హంద్రీనీవా కాలువకు నీళ్లు సరఫరా బంద్ చేస్తారంటూ ప్రచారం సాగుతున్న నేపథ్యంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా గురువారం తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ..శ్రీశైలం డ్యాంలో ఇంకా 70 టీఎంసీల నీటి నిలువ ఉంది, రెండు తెలుగు రాష్ట్రాలు రోజు అర టీఎంసి నీటిని వినియోగిస్తున్నాయి. ఈ లెక్కన 140 రోజుల వరకు వచ్చే అవకాశ: ఉంటుంది. పేరూరు డ్యాంకు నీళ్లు నింపేందుకు అన్ని అవకాశాలూ ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను కలిసినా పేరూరు డ్యాంకు నీళ్లు ఇవ్వాలని పరిటాల సునీత అడగలేదన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరుసగా మూడేళ్లు పేరూరు డ్యాంను నీటితో నింపాం. ఈ డ్యాంను నింపకపోతే రాబోయే ఎండాకాలంలో నియోజవకర్గంలో వందలాది గ్రామాలు కనీసం తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు ఉంటాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతాయి. దీనిపై పరిటాల సునీత నియోజవర్గంలోని ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. పేరూరు డ్యాంకు నీళ్లు నింపడం వల్ల రామగిరి, కనగానపల్లి, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో భూ గర్భ జలాలు పెరుగుతాయి. 10 వేల ఎకరాల సాగుకు నీళ్లు పారతాయి. దాదాపు 10వేల మంది రైతులకు మేలు జరుగుతుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్నా ఎందుకు నీళ్లు ఇవ్వడం లేదో పరిటాల సునీత చెప్పాలన్నారు. నీళ్లిచ్చే అవకాశం ఉండి కూడా పట్టించుకోవడం లేదు. రొద్దం మండలం తురలాపట్నం వంకలో నీళ్లు వదిలితే డా ్యంకు చేరుకుంటాయి. వంకలో ఇప్పటికీ తేమ ఉంది. నీళ్లు వదిలితే నేరుగా డ్యాంకు వెళ్లాయి. కరెంటు ఖర్చు తప్ప ఇతర ఖర్చులేమీ ఉండవు. ఇంతటి అవకాశం ఉండి కూడా ఎందుకు మనసు రావడం లేదో అన్నారు. పేరూరు డ్యాంకు నీళ్లు ఇవ్వాలనే డిమాండ్ రైతుల నుంచి మొదలవగానే మరమ్మత్తుల పేపరుతో ఉన్న గేట్లను తొలగించారు, ఉన్న నీటిని కిందికు వదిలేశారు, రైతులపై కక్ష తీర్చుకునేలా పరిటాల సునీత వ్యవహరిస్తున్నారన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 40 టీఎంసీల హంద్రీనీవా కాలువను తెచ్చారు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దానిని 83 టీఎంసీలుగా చేశారు, పేరూరు డ్యాంకు నీళ్లిచ్చాం, పిఏబిఆర్ నుంచి 90 కోట్లతో మంచి నీటి పైపులైన్ పనులను మేమే తెచ్చామన్నారు. జీడిపల్లి అప్పర్ పెన్నార్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు 170 కోట్లు నిధులిచ్చామన్నారు. మీ హయాంలో చేసిందేమీలేదు, రూపాయి ఖర్చు లేకుండా కనీసం నీళ్లివ్వడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నావు సునీతమ్మ అని ప్రశ్నించారు.

మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం అమలు పకడ్బందీగా చేయాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టరేట్ డాక్టర్ వినోద్ కుమార్ కలెక్టరేట్, పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్ మార్చి 06 ప్రభాతవార్త

మ్యూన్యువల్ స్కావెంజర్స్ చట్టం అమలు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ వ్యవస్థ నిర్మూలనపై మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా పంచాయతీ అధికారి మరియు సంబంధిత అధికారులతో జిల్లా విజిలెన్స్ కమిటీ మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం 2013 సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడానికి మెంబర్లు కృషి చేయాలన్నారు. మ్యాన్ హోల్ లో మనసు లను దింపుతున్నారని, ఇంతకుముందు అలా చేసిన అధికారులపై విచారణ చేసి షోకాజ్ నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుద్ధ కార్మికులకు అన్ని మున్సిపాలిటీలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్లతో వాట్సప్ గ్రూప్ తయారు చేయాలని, అందులో అన్ని రకాల సమాచారం అందించాలన్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహణ గురించి ప్రజా ప్రతినిధులతో మాట్లాడి సమాచారం ఇవ్వాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు బట్టలు, సబ్బులు, రేడియో జాకెట్, బ్లౌజులు, యూనిఫామ్, తదితర అన్ని రకాల పరికరాలు అందించడంతోపాటు వాటిని రోజు ఉపయోగించేలా చూడాలని, పరికరాలు ఉపయోగించేలా కార్మికులకు తీసుకుంటామన్నారు. స్వయం సహాయక సంఘాలలో సఫాయికర్మచారిలు ఉన్నారని, వారికి ప్రాధాన్యత ఇచ్చి రుణాలు, శిక్షణ అందించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్, ఎల్డిఎంలను ఆదేశించారు. గతంలో మాన్యువల్ స్కావెంజర్స్ గా పనిచేసిన వారికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సాయం అందించారో నివేదిక అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా మాన్యువల్ స్కావెంజర్స్ పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే ధ్రువీకరణ చేయాలని ఆదేశించారు. నెలకు ఒకసారి పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించాలని, వారి కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ చెకప్ చేయాలని, క్యాంపులకు ఎంతమంది వచ్చారు అనేది రిపోర్టు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మెంబర్ పెన్నోబులేసు మాట్లాడుతూ గతంలో పనిచేసిన మాన్యువల్ స్కావెంజర్స్ కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పనకి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై ఆయా కాలనీలలో మెప్మా కోఆర్డినేటర్స్ తో కలిపి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అధికారుల దృష్టికి ఎలాంటి సమస్య వచ్చినా దానిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డ్వామా పిడి సలీమ్ బాషా, హౌసింగ్ పిడి శైలజ, ఎల్డిఎం నర్సింగరావు, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిఎం, డిహెచ్ఓ డా.ఈబి.దేవి, మెంబర్లు వినోద్ కుమార్, రియాజ్ భాష, పద్మావతి, మున్సిపల్ కమిషనర్ లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతం, అంకితభావం ముఖ్యం

జిల్లాకు కేటాయించిన నూతన ప్రొబేషనరీ ఎస్సైలతో సమావేశం - జిల్లా ఎస్పీ పి.జగదీష్

మాట్లాడుతున్న జిల్లా ఎస్ జగదిష్ కలెక్టరేట్,పాల్గొన్న ప్రోభేషనరీ ఎస్ఐలు

అనంతపురం కలెక్టరేట్ మార్చి 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లాకు కేటాయించిన నూతన ప్రొబేషనరీ ఎస్.ఐ.లు... వీరంతా ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకుని క్షేత్ర స్థాయి విధి నిర్వహణ కోసం వచ్చిన వారే. 17 మంది నూతన ప్రొషనరీ ఎస్సైలతో జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రజల్లోకి వెళ్తున్న వీరికి ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, ఎలా ఉండాలి, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నీతి, నిజాయితీ, నిష్పక్షపాతంగా క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహిం చాలన్నా రు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో టెక్నాలజీ ని ఉపయోగించి ఉత్తమ ఫలితాలను రాబట్టి ప్రజలకు మరింత సేవ చేసేలాగా చూడాలన్నారు. పి.జి.ఆర్.ఎస్. ఫిర్యాదులను అప్లోడ్ చేయు విధానం, ఎఫ్.ఐ.ఆర్., ధర్యాప్తుకు సంబందించిన రికార్డులను రాయడం, కేసులను ఏ విధంగా చేధించాలి, సి.సి.టి.ఎన్.ఎస్., డ్రోన్స్‌ను ఉపయోగించడం, సి.సి.కెమెరాలను ఉపయోగించు విధానం గురించి మరియు కేసు డైరీ రాయడం, నేర స్థలాన్ని ఏవిధంగా పరిశోధించాలి, బంధోబస్తు ఏవి ధంగా వేయాలి, ఏ విధంగా నిర్వహించాలి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ క్రైమ్ రికార్డ్స్ లను ఏ విధంగా నిర్వహించాలి మొదలగు అంశాల గురించి క్షుణ్ణంగా నేర్చుకోవాలని సూచిం చారు. ఈక్రమంలో ఎదురయ్యే అనుమానాలను అనుభవజ్ఞులైన అదికారులను అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఐ లు మధు, రాముడు, ఎస్బీ ఎస్సై వెంకటకృష్ణ, నూతన ప్రొబేషనరీ ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వసతులు కరువు...!

- ఎక్కువ శాతం అద్దె భవనాలు కావడమే కారణం - ప్రభుత్వ భవనాల్లో కూడా అంతంత మాత్రమే
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు - మహిళా ఉద్యోగుల పరిస్థితి అయితే చాలా అధ్వాన్నం - తెలిసినా పట్టించుకోని ఉన్నతాధికారులు

అద్దె భవనంలోని అనంతపురం అర్బన్, రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

ప్రభుత్వానికి అధిక ఆదాయం తీసుకువచ్చే శాఖలో రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి. అలాంటి శాఖ కార్యాలయాల్లో సరైన వసతులు లేక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు. అందులో అనంతపురం అర్బన్, రూరల్, పామిడి, యాడికి, గుంతకల్లు, కణేకల్లు, కళ్యాణదుర్గం, తనకల్లు, కదిరి, ధర్మవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. అలాగే డీఐజీ, అనంతపురం డీఆర్, శ్రీ సత్యసాయి జిల్లా డీఆర్, ఆడిట్ డీఆర్, చిట్స్ కార్యాలయాలు కూడా అద్దె భవనాల్లోనే ఉన్నాయి. ఈ కార్యాలయాల్లో పనిచేస్తున్న వందలాది మంది ఉద్యోగులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, లైట్లు, కూర్చీలు, బెంచీలు, కంప్యూటర్లు, బీరువాలు చాలా అవసరం. కానీ అందులో త్రాగునీరు, మరుగుదొడ్ల వసతులు లేక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళా ఉద్యోగుల పరిస్థితి అయితే చాలా అధ్వాన్నంగా వుంది. విధి నిర్వహణలో ఉద్యోగులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి పక్కన కార్యాలయాలకు, సులభ్ కాంప్లెక్స్‌లకు, పెట్రోల్ బంకుల్లోని మరుగుదొడ్లకు వెళ్తున్నారు. ఇక ప్రభుత్వ భవనాల్లోని కార్యాలయాల్లో కూడా వసతులు అంతంత మాత్రంగానే ఉంటున్నాయని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతుల విషయాన్ని ఆ శాఖ ఉన్నతాధికారులకు పలు మార్లు తెలియజేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు, ఉన్నతాధికారులు మారుతున్నారు. కానీ తమకు మాత్రం వసతుల కల్పించడం లేదని, తమకు అన్ని వసతులు కల్పిస్తేనే కదా? ఇంకా బాగా పనిచేసేది, సరైన వసతులు కల్పించకుండా ఏ విధంగా పనిచేయాలో ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని పలువురు ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఎడాది ఉన్నతాధికారులు రెవెన్యూ టార్గెట్ ఇచ్చి ఖచ్చితంగా టార్గెట్ రీచ్ కావాలని ఒత్తిడి చేస్తున్నప్పుడు...కనీసం వసతులు కల్పించాలని అడగుతుంటే ఎవరు పట్టించుకోవడం లేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. పురుష ఉద్యోగుల పరిస్థితి ఒక రకంగా ఉంటే...మహిళా ఉద్యోగుల పరిస్థితి చాలా ఆధ్వాన్నంగా ఉందని, కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అద్దె భవనాల్లోని సబ్ రిజిస్ట్రార్, జిల్లా కార్యాలయాల్లో ఉద్యోగులకు కావాల్సిన వసతులు కల్పించాలని ఉద్యోగులు కోరుతున్నాయి. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. దీనిపైన వివరణ అడిగేందుకు వార్త విలేఖరి డీఐజీ విజయలక్ష్మికి ఫోన్ చేయగా...స్విచ్ ఆఫ్ అని వచ్చింది.

అగ్నికి ఆహుతైనా మామిడి, నేరేడు, టెంకాయల చెట్లు

నంబులపూలకుంట, మార్చి 6 ప్రభాతవార్త

ఎన్‌పికుంట మండలంలోని వంకమద్ది గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 182 గల పొలంలో ఎన్‌పికుంట గ్రామానికి చెందిన మేకల చంద్రశేకర్ అనే రైతుకు చెందిన స్ప్రింక్లర్లు దొంగతనాలు జరిగి నెల కాకనే, ఇప్పుడు (గురువారం) గుర్తు తెలియని వ్యక్తులు తోటకు నిప్పు పెట్టుడంతో తోటలో సాగు చేస్తున్న 10 టెంకాయ చెట్లు, 12 మామిడి చెట్లు, 5 నేరేడు పూ

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి..సిఐటియూ

నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియూ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 06 ప్రభాతవార్త:

పట్టణంలోని స్థానిజ హిందూపురం రోడ్డులో ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ వద్ద సిఐటియూ, రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రగతి బ్యాంకు ప్రధాన కార్యాలయంను కడపలోనే కొనసాగించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్చుత్ ప్రసాద్, అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో మరో మూడు గ్రామీణ బ్యాంకుల్ని విలీనం చేసి విలీలానంతరం బ్యాంకు ప్రధాన కార్యాలయం అమరావతికి తరలించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆచరించడానికి చూస్తున్నది దానికి వ్యతిరేకంగా నిరసనలు చేపడుతున్నాం ప్రధానంగా రాయలసీమ అనేక అభివృద్ధి సవాళ్ళను ఎదుర్కొంటుంది పేదరికం, కరువు, మౌలిక సదుపాయాల కొరత ఈనాటికి ఇక్కడ సమస్యలే పంట రాబడి బాగా తక్కువై జీవన పోరాటంలో తండ్లాడుతున్న రైతులు ఇక్కడ వాళ్ళు ప్రజల ప్రగతి అవసరమైన ఆర్థిక సేవలు అందుబాటు ఇక్కడ అంతమాత్రమే అలాంటి చోట గ్రామీణ ప్రాంతాల్లో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రజలను పోషించిన పాత్ర విస్మరించలేనిది. ఏపిజీబి రైతులకు రుణాలు ఇచ్చింది. స్వయం సహాయక బృందాలకు అండగా నిలిచింది. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు అక్కడక్కడైనా నిడదొక్కుకోవడానికి ఊపిరి పోసింది. ఈ ప్రాంతపు ప్రజలని ఆర్థిక స్రవంతిలో భాగస్వాములను చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో ఆదర్శప్రాయంగా నిలిచింది. మారుమూల ప్రాంతాలకు సైతం తన కార్యాలయాన్ని విస్తరించి సేవలను అందిస్తున్నది అలాంటి ఏపిజీబి ప్రధాన కార్యాలయం కడప నుండి అమారవతి తరలించాలని చూస్తే రాయలసీమ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం కార్యక్రమంలో సిఐటియూ మండల అధ్యక్షుడు రంగనాథ్, అంగనవాడి యూనియన్ నాయకులు పాతక్క, తులసి, లక్ష్మీ, పద్మా, సిఐటియూ నాయకులు అశోక్, ఇస్మాయిల్, బాషా తదితరులు పాల్గొన్నారు...

సజ్జల రామకృష్ణా రెడ్డి ని కలిసిన జయరాం రెడ్డి దంపతులు

కనేకల్లు, మార్చి 06 ప్రభాతవార్త:

పుష్పగుచ్చం అందించి సన్మానిస్తున్న జయరాంరెడ్డి దంపతలు

తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నందు సజ్జల రామకృష్ణ రెడ్డిని రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ మహిళా అధ్యక్షులు మరియు రాయదుర్గం మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్, కలేకుర్తి ఉషారాణి మరియు క్లాస్ వన్ కాంట్రాక్టర్ కలెకుర్తి జయరాం రెడ్డి దంపతులు గురువారం సజ్జల రామకృష్ణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సేల్బా కప్పి బొకేతో సన్మానించారు, రాయదుర్గం నియోజకవర్గం పార్టీ స్థితిగతులపై క్లుప్తంగా మాట్లాడారు.

లింగన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కన్వీనర్

బ్రహ్మసముద్రం మార్చి 6 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న కన్వీనర్ దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం వైసిపి మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి కళ్యాణదుర్గం వైసిపి సమన్వయకర్త పిడి తలారి రంగయ్య ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త స్కూల్ మాజీ చైర్మన్ సాకమ్మ గారి లింగన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి స్థానిక సర్పంచ్ శెట్టి గారి మంజునాథ్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ వైసీపీ సీనియర్ నాయకులు పోలేపల్లి లోకేష్ మృతుడు లింగన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అన్ని విధాల మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 5000 వేల రూపాయలు అందజేశారు. పోలేపల్లి గ్రామంలో వైసిపి కార్యకర్తలు పెరాల్ సిస్ బాధితుడు తలారి జయరాం అల్లుడు కోడిపల్లి లింగన్న కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన వట్టే సన్నప్ప గారి ఈశ్వరప్పను ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్న నీలప్ప, మాజీ డైరెక్టర్ లింగన్న, స్థానిక వైసిపి నాయకులు తలారి జయరాం కేఎల్ మహాత్మ రెడ్డి, డాక్టర్ వసంత్, తిప్పే స్వామి, శివలింగ సుమిత్ర పాల్, మల్లేసి, బద్రి, తదితరులు నివాళులర్పించారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ ర్యాలీ

కనేకల్లు, మార్చి 06 ప్రభాతవార్త:

మానవహారంగా ఏర్పడిన మహిళలు

కనేకల్లు ఐసిడిఎస్ పరిధిలోని శిశు అభివృద్ధి పథక అధికారిణి వారి ఆధన్వర్యంలో గురువారం మహిళా దినోత్సవము సందర్భంగా ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలచే కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కణేశ్వర స్వామి దేవాలయము దగ్గర నుండి శిశు అబివృద్ధి పథక అధికారిణి కార్యాలయము వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మానవహారం గా ఏర్పడి మహిళ రక్షణకై నినాదాలు చేశారు. మహిళలకు, బాలికలకు సమానత్వం, సమానహక్కులు, సాధికారత పై నినాదం, బాల్య వివాహాలు జరగకుండా ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలి, సమాజంలో మహిళలు ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలి మా బాలికలకు యుక్త వయసు వచ్చేంతవరుకు వివాహాలు చేయరాదని వారి ఎదుగుదలే లక్ష్యంగా యుక్త వయ్యస్సు వచ్చిన తర్వాత వివాహాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో ప్రాజెక్ట్ సూపెర్వైజర్లు రమాదేవి, శాంతకుమారి, గీత మరియు హెల్త్ సూపెర్వైజర్లు వెలుగు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుడిమేపల్లి లో మారెమ్మ దేవతకు ధ్వజస్తంభ ప్రతిష్ట

బ్రహ్మసముద్రం మార్చి 6 ప్రభాతవార్త

మండలంలోని బుడిమేపల్లిలో మారెమ్మ దేవాలయంలో గురువారం దజస్తంభ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో యజ్ఞ యాగాలతో ధ్వజస్తంభ ప్రతిష్ట చేసిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు, చంద్ర

హిందూపురం టౌన్ మార్చి 06 ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షుడు వలరాజు ఆరోపించారు గురువారం హిందూపురం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వలరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని, అనంతపురం జిల్లాలో ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్న ఇంతవరకు పాలకులు పట్టించుకోలేదని అన్నారు జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్లలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక హామీని విస్మరించారని అన్నారు వెంటనే తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నరసింహమూర్తి, పవన్, గోపి, జావీద్, తదితరులు పాల్గొన్నారు

చెత్త తొలగింపుకు స్పెషల్ డ్రైవ్

హిందూపురం టౌన్ మార్చి 06 ప్రభాతవార్త

వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో చెత్త తొలగింపునకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ తెలిపారు మున్సిపల్ చైర్మన్ గురువారం పట్టణంలోని బోయపేట, సత్యనారాయణపేటతో పాటు పలు ప్రాంతాల్లో పర్యటించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో పేరుకుపోయిన చెత్తాచెదారం మురికి కాలువల శుభ్రం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు అందులో భాగంగానే శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రతి వార్డులో వారానికి ఒకసారి పెద్ద ఎత్తున గ్యాంగ్ వర్క్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు చాలాకాలంగా పేరుకుపోయిన కాలువలను శుభ్రపరిచి ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా అధికారులు వార్డుల్లో పనిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి నాయకుడు దుర్గా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

హిందూపురం మార్చి 06 ప్రభాతవార్త

విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అంతర్జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం దంత వైద్యులుభారతి, నవీన్ మకాంలు హిందూపురం దుర్గాబాయి దేశ్ముఖ ప్రభుత్వ పాఠశాలలో, ఎన్నైట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు దంత పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భూపాలం విజయబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి ఆరవ తేదీన అంతర్జాతీయ దంత వైద్యుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా ఐడిఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

రీ సర్వే తోనే రైతుల భూసమస్యల పరిష్కారం

కంబదూరు, మార్చి 06 ప్రభాతవార్త

రీసర్వే పై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రైతుల భూసమస్యలను పరిష్కరించాలంటే రీసర్వే తోనే సాధ్యమవుతుందని డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ అన్నారు. కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామంలో గురువారం భూ సమస్యలకు సంబంధించిన రీ సర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దారు బాలకిషన్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్ ఆ గ్రామానికి వెళ్లి రీ సర్వే విధి విధానాల గురించి ఆ గ్రామ రైతులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూ రీసర్వే నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ రీసర్వే కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ గణేష్ రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

శుభకార్యానికి హాజరైన తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి

శెట్టూరు. మార్చి. 6. ప్రభాతవార్త.



శుభకార్యానికి హాజరైన దృశ్యం

చింతర్లపల్లి గ్రామంలో. మొలకలేరు గ్రామానికి చెందిన పోస్ట్ తిప్పే స్వామి కుమారుడు సాయినాథ్ మరియు రూప వివాహానికి తెలుగు దేశం రాష్ట్ర అధికార ప్రతినిధి. కళ్యాణదుర్గం మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు ఉన్నం మారుతి చౌదరి పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివాహానికి హాజరుతున్నటువంటి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ట దృశ్యం

క్రాఫ్ట్ టీచర్ షిర్డీ సాయినాథ్ సేవలు చిరస్మరణీయం

కళ్యాణదుర్గం టౌన్ మార్చి 06 ప్రభాతవార్త:

క్రాఫ్ట్ టీచర్ షిర్డీ సాయి నాథ్ ఫైల్ ఫోటో

మృతి చెందిన క్రాఫ్ట్ టీచర్ షిర్డీ సాయి నాథ్

క్రాఫ్ట్ టీచర్ షిర్డీ సాయి నాథ్ సేవలు చిరస్మరణీయం, టీచర్ గాదంశెట్టి షిర్డినాథ్ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల చల్లా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో జిల్లా వినియోగదారుల సంఘ అధ్యక్షలు చల్లా రాజశేఖర్ చౌదరి, ఫెన్సనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, చల్లా కిషోర్ చౌదరి, సిపిఐ తాలూకా కార్యదర్శి గోపాల్, ఉత్తమవ్యాయాముపాధ్యాయులు కిరణ్ చౌదరి, ఓబుళ రాజు, వార్త ప్రసాద్, పాల్గొని ప్రసంగిస్తు కళ్యాణదుర్గంలో క్రాఫ్ట్‌టీచర్‌గా సేవలు అందించారు. సరస్వతి విద్యామందిరం బాద్యులు గా అభివృద్ధికి కృషి చేశారు. షిర్డీసాయిబాబా గుడి అభివృద్ధికి తోడుపడ్డారని కొనియాడారు, కార్యక్రమంలో బార్ అధ్యక్షులు కరణంతిప్పేస్వామి, అడ్వకేట్ ఎమ్.వెంకటే శులు, బి.కె.నాగరాజు, జి.పి.నారాయణ, పున్ననర్స్ అసోషియేషన్ సెక్రటరీ తిప్పేస్వామి, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, రోజ్లీ, బిఎస్ఎన్ఎస్ నారాయణ, స్పూర్తి, నరసింహులు, వెటర్నరీ మల్లి, మెడికల్ సోము సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

రైల్వే గేటు మార్పు విషయమై విచారణ

పులకుర్తి సర్పంచ్, గ్రామస్తులను విచారిస్తున్న అధికారులు

డి.హిరేహాళ్, మార్చి 06 ప్రభాతవార్త:

ప్రస్తుతం ప్రయాణిస్తున్న రైల్వే గేటును మూసివేసి కొత్తగా ఏర్పాటు చేసిన మరో గేటును ప్రారంభించే విషయమై తహసీల్దార్ మునివేలు, రైల్వే ఇంజనీర్ అభ్యంతరాలపై విచారణ చేపట్టారు. గురువారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని పులకుర్తి సమీపంలో బళ్ళారి నుండఇ రాయదుర్గం మీదుగా బెంగళూరు వెళుతున్న రైల్వే ట్రాక్ కు ఏర్పాటుచేసిన 21వ రైల్వే గేట్‌ను శాశ్వతంగా మూసివేసి ప్రస్తుతం కొత్తగా ఏర్పాటు చేసిన 22వ రైల్వే గేటు గుండ ప్రయాణించేందుకు చేసిన ఏర్పాట్లపై సర్పంచ్ దొనప్ప, పలువురు గ్రామస్తులను విచారించారు. ఈ 22వ రైల్వే గేటు మీదుగా ప్రయాణించేందుకు గ్రామానికి చెందిన రైతులు, ప్రజల నుండి భవిష్యత్తులో అభ్యంతరాలు వెల్లవెత్తకూడదని ఈ విచారణ చేపట్టినట్లు అధికారులు ప్రజలకు సూచించారు.

ఆస్తి కొరకు కిరాయి ఒప్పందం..

చంపడానికి కుట్రపన్నిన విషయంలో ముద్దాయిలు అరెస్ట్..

రాయదుర్గం రూరల్, మార్చి 06 ప్రభాతవార్త:

పట్టుకున్న ముద్దాయిలను చూపుతున్న పోలీసులు

ఆస్తి కోసం కిరాయి ఒప్పందం ఇచ్చి సొంత అన్న మరియు అన్న కొడుకునని చంపడానికి కుట్ర పన్నిన విషయంలో ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు రాయదుర్గం అర్బన్ సిఐ జయనాయక్ తెలిపారు. గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పట్టుకున్న ముద్దాయిలను చూపి విలేఖర్లకు వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గం జిల్లా మొళకాల్మూరు తాలూకా కెరేకొండాపురం గ్రామానికి చెందిన రంగన్నకు మధుసూధన్ గౌడ్, రెంవ కుమారుడు మురారి దామోదర్ గౌడ్‌లు ఇద్దరు కుమారులు ఉన్నారని, అయితే మధుసూధన్ గౌడ్ గత 10 సంవత్సరాల క్రితం ఇంటిలో నుండి వెళ్ళిపోయిడన్నారు. ఈయన కడప జిల్లాలోని పొద్దుటూరు టౌన్‌లో టీ అంగడి పెట్టుకొని జీవనం కొనసాగిస్తు బంధువుల అమ్మాయిని పెళ్ళిచేసుకుని అక్కడే నివాసం ఉండేవాడన్నారు. ఈ నేపథ్యంలో 2024 సంవత్సరంలో తన తండ్రి రంగన్న చనిపోవడంతో గ్రామానికి వచ్చాడన్నారు. తన తండ్రి సంపాదించిన 12 ఎకరాల ఆస్తిలో నాలుగు ఎకరాల పొలంను మదుసూధన్‌కు, నాలుగు ఎకరాలు తన అక్క సుస్మితకు మిగిలిన నాలుగు ఎకరాల భూమిని తీసుకున్నాడన్నారు. మదుసూధన్ తన తలిన్ల పేరిట ఉన్న నాలుగు సెంట్ల స్థలంలో ఉన్న ఇల్లు కూడా తీసుకున్నాడన్నారు. తన తండ్రి రాంపురం గ్రామంలో ఒక ఎకరం హూమిలో ఫ్లాట్లు వేసి అమ్మి దానిలో నాలుగు ఫ్లాట్లు తన తల్లి పేరుమీద ఉంచాడని ముద్దాయి దామోదర్‌గౌడ్ అందులో కాంప్లెక్స్ కట్టాలని నిర్ణయించుకోగా మవుసూధన్ ఒప్పుకోకపోవడంతో దామోదర్‌గౌడ్, సుగుణ, భార్గవ్‌లు దామోదర్‌గౌడ్ ఇంటి వద్దకు వచ్చి చెప్పులతో కొట్టి అవమానించాడన్న నెపంతో కక్ష పెంచుకుని రాయదుర్గం మండల పరిధిలోని మెచ్చిరి గ్రామానికి చెందిన మూడుముళ్ల మారుతి రెడ్డితో కలిసి మదుసూధన్‌ను మరియు అతనని కొడుకు భార్గవ్‌ను చంపడానికి రూ.23లక్షల ఒప్పందం కుదుర్చారన్నారు. మారుతికి అడ్వాన్స్‌గా రూ.3లక్షలు అందిచాడన్నారు. అయితే గురువారం ముద్దాయిలు దామోదర్‌గౌడ్ మరియు మూడుముళ్ల మారుతిరెడ్డి ఇద్దరూకలిసి పల్లేపల్లిగేటువద్ద కేఏ03 ఎన్‌టి1714 నంబర్ గల కారులో మదుసూధన్ మరియు అతని కొడుకు భార్గవ్‌లను బలవంతంగా ఎత్తుకుపోయి ఆంధ్ర కర్ణాటక పరిసర ప్రాంతాల్లో నరికి చంపి శెవాలను అక్కడే పడివేయాలని కుట్ర పన్ని చంపడానికి పోతుండగా నేను మరియు సిబ్బంది వారిని పల్లెపల్లి గేటు వద్ద పట్టుకుని వారి వద్దనుండి రూ.3లక్షల నగదు, 3 వెటకొడవల్లు, 2 సెల్‌ఫోన్లు, ఒక కారు స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

అమరావతి గృహంలో ప్రభుత్వ విప్ కాలువను కలిసిన యువత

కనేకల్లు, మార్చి 06 ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్ కాలువతో మాట్లాడుతున్న యువత

అమరావతి గృహంలో రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులను కనేకల్ మండల యువత, బ్రహ్మసముద్రం రఘు, బి.హనుమంతు, ఇమామ్, ఎర్రగుంట ఎగ్గుడ రంగనాథ్‌లు మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా వచ్చే సర్పంచ్ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కై రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు తెలియజేస్తు దృఢంగా యువత పనిచేయాలని కాలవ శ్రీనివాసులు సూచించారు.

ఏరువాక జిల్లా స్థాయి కమిటీ సమన్వయ సమావేశం

పుట్టపర్తి, మార్చి 06, ప్రభాతవార్త

జిల్లాస్థాయి ఏరువాక సమన్వయ కమిటీ సమావేశం దృశ్యం

పుట్టపర్తి లోని వ్యవసాయ కార్యాలయం నందు ఏరువాక జిల్లా స్థాయి కమిటీ సమన్వయ సమావేశంలో గురువారం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం జాన్సన్ మాట్లాడుతూ ఏరువాక కేంద్రం గత సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలు విస్తరణ, చిరు సంచులు మరియు ప్రదర్శన క్షేత్రాలు వాటి గురించి సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి వై.వి సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో నూతన రకాలు సాగు విస్తీర్ణం వివిధ పంటల్లో ఉండే సమస్యలు తెలియజేసినారు. జిల్లాఉద్యానఅధికారి జి చంద్రశేఖర్ జిల్లాలో సాగుతున్న ముఖ్యమైన ఉద్యాన పంటలు సాగు విస్తీర్ణం వాటిలో సమస్యలు తెలియజేశారు. ఏరువాకకేంద్రం ద్వారా పొలంసందర్శన శిక్షణకార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరినారు. జిల్లా సిరి కల్చర్ ఆఫీసర్ పద్మావతమ్మ మాట్లాడుతూ జిల్లాలో మల్బరీ సమస్యలు సబ్సిడీలు రైతులకు వివరించడం జరిగింది . అంతేకాకుండా ఏరువాక కేంద్రంలో సిరికల్చర్ ఫార్మర్స్ సభ్యులుగా చేర్చుకోవాలని కోరినారు. జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ చేపల పెంపకం పైన రైతులకు సూచనలు చేశారు చేపల రకాలు వాటి యొక్క ప్రాముఖ్యత తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సనావల్ల గారు మాట్లాడుతూ జిల్లాలో ఉండే పంటలు వాటిలో వచ్చే సమస్యలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్సీసీ సభ్యులు వ్యవసాయ పరిశోధన స్థానం కదిరి శాస్త్రవేత్తలు డాక్టర్ భాస్కర్ రెడ్డి డాక్టర్ నరసింహులు డాక్టర్ రమేష్ నాయక్ పాల్గొన్నారు. ఏరువా కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె రామసుబ్బయ్య గత సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ద్వారా సభ్యులకు తెలియజేసినారు రాబోవు సంవత్సరంలో వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.

పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి

నూతన ప్రొబేషనరీ ఎస్ఐలకు సూచించిన జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, మార్చి 6 , ప్రభాతవార్త

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వి.రత్న

నీతి నిజాయితీగా పనిచేసి పోలీస్ శాఖ ఒక మంచి పేరు తీసుకురావాలని నూతన రిహిబిషన్ ఎస్ఐలకు జిల్లా ఎస్పీ విరత్న సూచించారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కేటాయించిన నూతన ప్రొబేషనరీ ఎస్ఐలు ఎస్పీని జిల్లా పోలీస్ కార్యాలయంలో నందు మర్యాదపూర్వం కలుసుకున్నారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనం,నూతన టెక్నాలజీతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో టెక్నాలజీ ని ఉపయోగించి ఉత్తమ ఫలితాలను రాబట్టి ప్రజలకు మరింత సేవ చేసేలాగా చూడాలన్నారు. నాలుగు నెలల పాటు గ్రేహౌండ్, శిక్షణలో బేసిక్ పోలీసింగ్ విధానం గురించి పూర్తిస్థాయిలో ప్రతి అంశాన్ని క్షుణంగా తెలుసుకోవాలన్నారు. రెండు నెలలపాటు బెటాలియన్, ఒక నెలపాటు ఎక్స్రీమిస్ట్ పోలీస్ స్టేషన్లో విధులు, ఒక నెల పాటు వెపన్స్ ను ఎలా ఆపరేట్ చేయాలి అన్న విషయాలపై శిక్షణ ఉంటుందన్నారు. అన్నిటిని ఎదుర్కొని ఈ శిక్షణ కాలాన్ని పూర్తి చేసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏవో సుజాత, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐలు, మహేష్, వలి, ఆర్ఎస్ఐలు వీరన్న, ప్రదీప్ సింగ్,నూతన ప్రొబేషనరీ ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

రు 21.19 లక్షలకు సుంకం బహిరంగ వేలం

గుత్తి, మార్చి 6 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో దినసరి మార్కెట్, జంతు వధశాల సుంకముల వసూలు నిర్వహణకై గురువారం కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు.. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి

03ATP06_03ATP06.qxd 06-03-2025 PM 11:37 Page 1

పోలీసుల టెక్నాలజీ వినియోగంపై విద్యార్థినిలకు అవగాహన

జిల్లా ఎస్పీ ఆదేశాలతో పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించిన సైబర్ విభాగం పోలీసులు

అనంతపురం కలెక్టరేట్ మార్చి 6 ప్రభాతవార్త

మ్తహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసులు వినియోగిస్తున్న టెక్నాలజీపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో గురువారం పాఠశాలల విద్యార్థులకు సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన కల్పించారు. డ్రోన్స్, సిసికెమేరాలు, డయల్ 100/112 మరి యు సోషల్ మీడియాలో చోటు చేసుకుంటున్న వివిధ సైబర్ నేరాలు గురించి వివరిం చారు. సైబర్ నేరాలైన డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ యూపీఐ ఫ్రాడ్ . పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ . ఏ పి కె/ లింక్ / మెసేజీ ఫ్రాడ్. ఏ ఈ పి ఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై అవగాహన చేశారు. జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న సైబర్ నేరాలతో ప్రజలు మోసపోయిన ఘటనలను మరియు అవగా హన కల్గిఉన్న ప్రజ లు బాధితులుగా మిగలకుండా ధైర్యంగా ఎదుర్కొని ఎలా సేఫ్ అయ్యారో ఉదహరించారు. మహిళల భద్రత కోసం హెల్ప్ లైన్ నంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్: 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181.పోలీస్ హెల్ప్ లైన్ 100 / 112. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930. ఈగల్ హెల్ప్ లైన్ 1972ను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు అవగాహన కల్పించారు.

విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎస్సీ రైతులకు ఉద్యాన పంటల సాగు పై అవగాహన

బుక్కరాయసముద్రం మార్చి 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వెంకటాపురం గ్రామంలో గురువారం ఎస్సీ కాలనిలో రైతులకు ఉద్యాన పంటల సాగు పై మెలకువలు,ప్రభుత్వ రాయితీ,ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైయినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రిన్సిపాల్ సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం,మండల ఉద్యానశాఖ అధికారి శైలజ పాల్గొన్నారు. ఉద్యాన పంటలైయిన కూరగాయలు,పూలు,పండ్ల తోటల సాగులో మేలైన యాజమైన పద్ధతులు సస్యరక్షణ చర్యలు,మామిడి ,అరటి,చీని,దానిమ్మ పంటల్లో అధిక దిగుబడి నాణ్యత కొరకు చేపట్టవలసిన నూతన వంగడాలు హైబ్రిడ్ రకాలు ఎరువుల యాజమాన్యం,మార్కెటింగ్ వాతావరణం అనుకూలంగా పంటల సాగు విషయాల పైన రైతులతో చర్చించడం జరిగినది. అనంతరం ఉద్యానశాఖ అదికారి శైలజ మాట్లడుతూ ఉద్యాన శాఖద్వారా ఎస్సీ రైతులకు ఎంఐడిహెచ్ పథకం కింద కొత్తగా పండ్ల తోటలు పెట్టుకొని రైతులకు మూడు సంవత్సరాల వరకు టమోటా పంటసాగు పేకింగ్ విధానం ద్వారా చేసుకున్న రైతులకు 40% రాయితీ,ఉద్యాన యాంత్రికరణ ద్వారా ట్రాక్టర్‌మౌంటెడ్ స్ప్రేయర్స్ 50% రాయితీ ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచు వసంతకుమార్,గ్రామ ఉద్యాన సిబ్బంది కావ్య,నరేష్.నేత్ర,గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల పై అవగాహన కల్పిస్తున్న అదికారులు

శిథిలావస్థ భవనాలకు మరమ్మతులు చేయించి బస్టాండ్‌ను పునరుద్ధరించండి - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డిమాండ్

పామిడి, మార్చి 06 ప్రభాతవార్త

శిథిలావస్థకు చేరిన భవనాలకు మరమ్మత్తు పనులు చేయించి బస్టాండ్‌ను పునరుద్ధరించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ నాయకులతో కలిసి గురువారం వీరభద్రస్వామి శిథిలావస్థకు చేరిన బస్టాండ్ భవనాలను ఆక్రమణలకు గురైన స్థాలాన్ని పరిశీలించారు. రెండెకరాల స్థలంలో నిర్మాణమైన ఆర్టీసీ బస్టాండ్‌ను 1991లో అప్పటి మంత్రి జే.సి.దివాకర్‌రెడ్డి ప్రారంభించటం జరిగిందన్నారు. వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్ధి గాంచిన పామిడి పట్టణానికి వివిధ ప్రాంతాల నుండి వ్యాపార నిమిత్తం రాకపోకలు సాగించే ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటుందని ఈక్రమంలో బస్టాండ్ నిరుపయోగంగా మారటం కారణంగా బస్సులన్నీ రోడ్డు మీదనే నిలుపుతుండటం ద్వార వారంతా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్యం.. ప్రజాప్రతినిధుల కారణంగా బస్టాండ్ నిరుపుయోగంగా మారిపోయి చాలావరకు స్థలం ఆక్రమణలకు గురై అన్యాక్రాంతమైందని ఆర్టీసీ అధికారులేమో రెండెకరాల స్థలం ఉందంటూ పేపర్లలో చూపిస్తున్నారని విమర్శి ంచారు. రాజకీయ నాయకుల అండదండలతో రెండెకరాల బస్టాండ్ స్థలంలో షాపులు గృహాలు సైతం వెలిశాయని ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి రెండెకరాల బస్టాండ్ స్థలానికి హద్దులను ఏర్పరుచుని ప్రహరీగోడను నిర్మిస్తూ శిది : లా వస్థకు చేరిన భవనాలకు మరమ్మతులు చేయించి ప్రయాని కులకు అన్నివిధాల సౌకర్యాల ను కల్పిస్తూనే రీజనల్ పరిది లోని డిఫోల బ స్సులన్నీ బస్టా ండ్‌కు వచ్చేవిధం గా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. బస్టాండ్ ప్రాం తం ఆక్రమణలు, భవనాల నిరుపయోగంపై గుంతకల్లు డిఫో మేనేజర్‌కు వివరించగా శనివారం స్వయంగా పరిశీలిం చి తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి వెల్లడించారు. సిపిఐ నాయకులు రహీమ్, శివన్న, గఫూర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఓంకార్, మహిళా సమైఖ్య నియోజకవర్గ నాయకురాలు సారాభి తదితరులు పాల్గొన్నారు.

.బస్టాండ్‌ను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు.

మహిళలకు పెరటి కోళ్ళు పంపిణీ

ఆత్మకూరు మార్చి 6 ప్రభాతవార్త

మండలంలోని డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్ల పథకం కింద పెరటి కోళ్లను మండల తెదేపా నాయకులు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,కన్వీనర్ శ్రీనివాసుల ఆధ్వర్యంలో గురువారం డ్వాక్రా మహిళలకు కోళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శశాంక్‌చౌదరి,శ్రీనివాసులు మాట్లాడుతూ పెరటి కోళ్ళు పెంపకంతో డ్వాక్రా మహిళకు ఆర్థిక చేయూతనందిస్తోంది. తమ ఇంటి వద్దే స్వయం ఉపాధి ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనం పొందేలా పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి మహిళ ప్రతి నెల వేలాది రూపాయలు సంపాధించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మండలానికి 55 యూనిట్లు మంజూరైయన్నారు. ఒక్క యూనిట్ ధర 6 వేలు రూపాయలు,అందులో ప్రభుత్వం సబ్సిడీ 3600 రూపాయలు,లబ్దిదారుని వాటా 2400 రూపాయలుకు పెరటి కోళ్లను అందిస్తుందన్నారు. మహిళ సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి ఒక్క యూనిట్‌గా 11 కోళ్ళు,5 పుంజులు చొప్పున 55 మంది మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. దీనితో పాటు కోళ్ల పెంపకానికి 30 కేజీల దాన,వాటికి సరిపడ ఔషదాలును అందిం చారు. మందులు ఎలా ఉపయోగించాల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపియం పద్మావతి,తెదేపా వాల్మీకీ నియోజకవర్గ సాధికార అధ్యక్షులు కందుల ఓబుళపతి,అక్కులప్ప,అదెప్ప,బొమ్మయ్య,తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

ఆదరణ సేవ సమాజ్ ట్రస్ట్ విద్యార్థులకు ఎగ్జామ్ కిట్‌లు పంపిణీ

బాలికలకు కిట్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, మార్చి 6 ప్రభాతవార్త

ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్ యక్రమాలు నిర్వహించబడుతూ ఉన్నాయి. ఇందులో భాగంగా గత ఐదు సంవత్సరాలుగా విద్యాభివృద్ధిలో బాలికలు ముం దు వరసలో నిలవాలనే సద్దుద శంతో అనంతపురం పట్టణంలోని శారదా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థినులను ప్రోత్స హిస్తూ వారికి ఆల్ ద బెస్ట్ ఎగ్జామ్ కిట్‌లను అందజేశారు. ఈ విద్యా సంవత్సరం 2024 25 కుగాను 220 మంది విద్యార్థినులకు ఆల్ ద బెస్ట్ ఎగ్జామ్ కిట్లను ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ కు ధర్మవరం కోఆప రేటివ్ టౌన్ బ్యాంకు నందు అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న జి.విజయ్ కుమార్ సహకారంతో అందివ్వడం జరిగిందని లాల్ బాషా పేర్కొన్నారు. అలాగే గత సంవత్సరం అనగా 2023 24 పదవ తరగతి బ్యాచ్ నందు మొదటి స్థాన ం, ద్వితీయ స్థానం తృతీయ స్థానాలలో నిలిచిన,యోషిత, ఫిర్దోష్ సజ్మ విద్యార్థులకు నగదు బహుమతిని నగదు భారతి హరినాథ్ రెడ్డి సా యి కిషన్, సీతారాం సహకా రంతో అందజేశామని లాల్ బాషా తెలిపారు. కార్యక్రమంలో ప బీ.లీ రమాదేవి , సిబ్బంది ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ అధ్యక్షులు తాడిమర్రి లాల్ బాషా, ఉపాధ్యక్షురాలు ముంతాజ్, ట్రెజరర్ షేకీలుద్దీన్, పాల్గొన్నారు.

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ఆర్ సిపి అధినతే, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ .జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్ ఆర్ సిపి జిల్లా నాయ కులు ఆలూరు సాంబశివారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రాజకీ య పరిస్థితులపై వారు చర్చించారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

వేసవిని ఎదుర్కొనేందుకు ముందస్తుగా సన్నద్ధం కావాలి - ఎంపిడిఓ భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

రాబోతున్న వేసవిని ఎదుర్కొనేందుకు ముందస్తుగా సన్నద్ధం కావాలని ఎంపిడిఓ భాస్కర్ పంచాయితీ రాజ్, ఆర్‌డబ్లూ వ్యఎస్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని, ఎంపిడిఓ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెట్లు, పంచాయితీరాజ్ ఇంజినీర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి సరఫరాకు సంబంధించి, ఎప్పటికప్పుడు బోర్‌వెల్స్ మరమ్మత్తు చేయడం, తాగునీటి పథకాలను పరిశీలన చేయడం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని దాని ప్రకారం పనిచేయాలన్నారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీ ఏర్పడితే తక్షణమే వాటిని అరికట్టి తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలన్నారు. తాగునీటికి ఇబ్బంది వస్తే ఇతర ప్రత్యామ్నాయాలు లేని చోట నీటి రవాణా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రోగులకు అందుబాటులో వైద్యసిబ్బంది ఉండాలి

ఎంపీపీ దాసరి సునీత

సమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం మార్చి 6 ప్రభాతవార్త

ఆసుపత్రికి వచ్చేరోగులకు వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి వారికి మెరుగైయిన వైద్య సేవలు అందిచాలి వేసవి కాలంలో ఎక్కువమంది వడదెబ్బ బాధితులు ఆసుపత్రికి రావడం జరుగుతుంది. అలసత్వం వహించకుండ వారికి చికిత్సలుచేయాలని ఎంపీపీ దాసరి సునీత అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఆసుపత్రి సలహా మండలి అభివృద్ధి కమిటి సమావేశం మండల అధ్యక్షులు సునీత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గత సమావేశంలో తీర్మానించిన పనులు గురించి చర్చించి జరిగినటువంటి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైద్యాదికారి తెహరున్నీసా,ఆయుష్ వైద్యాదికారి రాజశేఖర్ ఎఒ హనుమంతురెడ్డి,ఆసుపత్రి అభివృద్ధి కమిటి మెంబర్లు మనేరు కొండమ్మ,కల్పన,పబ్లిక్ హెల్త్ నర్స్‌చెన్నమ్మ,సీనియర్ అసిస్టెంట్ సునీత,పబ్లిక్ హెల్త్‌నర్స్ టీచింగ్ నాగలక్ష్మి,ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాసులు,పార్మసిస్ట్ భాష,ధనుంజయ్య తదితిరులు పాల్గొన్నారు.

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ఆర్ సిపి అధినతే, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ .జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్ ఆర్ సిపి జిల్లా నాయ కులు ఆలూరు సాంబశివారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రాజకీ య పరిస్థితులపై వారు చర్చించారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

అనంతకు చేరుకున్న పదో తరగతి ప్రశ్నాపత్రాలు

ప్రశ్నపత్రాల బండిళ్లను దించుకుంటున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

ఈ నెల 17వ తేది నుంచి ఏప్రిల్ ఒకటో తేది వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు సంబం ధించిన ప్రశ్న పత్రాలు గురువారం తెల్లవారుజామున జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. జిల్లా కేంద్రంలో కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రశ్నపత్రాల లోడ్ తో వచ్చిన వాహనాన్ని కలెక్టరేట్ ఏఒ అలెగ్జాండర్ సమక్షంలో డిఈఒ ఎం.ప్రసాద్‌బాబు, ఏసి గోవింద నాయక్, పోలీసులు కలిసి ఓపెన్ చేసి అక్కడే స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టించారు. ఆ తర్వాత డీఈఒ, ఏసి అక్కడే ఉండి ప్రశ్న పత్రాలను ప్రత్యేక వాహనాల్లో పోలీసు బందోబస్తు నడుమ ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు.

విద్యార్థుల పట్ల ఓర్పు, సహనంతో వ్యవహరించండి - శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్

ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంతో మాట్లాడుతున్న ఎస్ఐ

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

పాఠవాలల్లోని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ఓర్పు, సహనంతో ఉండే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్ సూచించారు. గురువారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులపై చేయి చేసుకోరాదని, పిల్లలకు ఆటపాటలతో విద్యను బోధించే విధంగా ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా జరిగితే చట్టపరంగా కూడా చర్యలు తీసుకుంటామని, స్కూల్ బస్సులకు కచ్చితంగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఉండాలని, లైసెన్సులు కలిగిన వారిని మాత్రమే డ్రైవర్లుగా నియమించాలని ఆయన సూచించారు.

చేనేత వస్త్రాలు కొనుగోలు చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

: చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

రాష్ట్ర సచివాలయంలోని 3వ బ్లాక్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్‌కో హ్యాండ్‌లూమ్ స్టాల్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర బిసి చేనేత శాఖ మంత్రి సవితమ్మ, మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణితో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొన్ని చేనేత వస్త్రాలనుకొనుగోలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేనేత పరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని, ధరించాలని ఆమె సూచించారు.

కడుపు నొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య

ఆత్మకూరు మార్చి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు తీవ్ర కడుపునొప్పి భరించలేక గురువారం ఆత్మహత్యకు పాల్పడి నట్లు స్థానిక ఎస్ఐ లక్ష్మినారా యణ పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఆత్మకూరు ఎస్సీ కాల నీకి చెందిన పెద్దన్న కుమారుడు లోకేష్ (20) అనే యువకుడు కడుపునొప్పి తాళలేక బైపాస్ రోడ్డు సమీపాన గల వ్యవసాయతోటలో గల పశువుల షెడ్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

అనంతపురం క్లబ్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

అనంతపురం కల్చరల్, మార్చి 6 ప్రభాతవార్త

అనంతపురం క్లబ్‌పై వస్తున్న పలు ఆరోపణలు అవాస్తవమని క్లబ్ సెక్రెటరీ కేశవరెడ్డి, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, ఇంటర్నల్ ఆడిట్ మెంబర్ గల్లా హర్ష ఖండించారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు. అనంత పురం క్లబ్‌పై ప్రచారాలు అవాస్తవాలని, ఇలాంటివి మానుకోవాలని కోరారు. అనంతపురం క్లబ్ గురించి ఏదైనా సందేహాలుంటే తమను వివరణ అడిగి వార్తలు ప్రచురించాలని కోరారు. అనంతపురం క్లబ్ ఆవరణలో సింధూర వైన్స్‌కు ఇచ్చిన గది కేవలం గోదాము కోసం ఇచ్చామని, గదిని బారుగా, పర్మినెంట్ రూంగా మారుస్తు న్నట్టు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని తేల్చి చెప్పారు. అనంతపురం క్లబ్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాంటి తమపై అవాస్తవాలు ప్రచురించడం సరైంది కాదన్నారు. క్లబ్ అభివృద్ధిని ఓర్వలేక, కొంత మంది అసత్ య ప్రచారాలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అనంతపురం క్లబ్‌పైన జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆపాలని కోరారు.

మాట్లాడుతున్న క్లబ్ సెక్రెటరీ కేశవరెడ్డి తదితరులు

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరకి వాల్మీకి బోయ సంఘం నాయకులు కృతజ్ఞతలు

అనంతపురం అర్బన్, మార్చి 6 ప్రభాతవార్త

నిన్నటి రోజు(బుధవారం) అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా వాల్మీకి బోయల సమస్యల మీద, ఎస్టీ పునరుద్ధరణ అంశం మీద పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర అసెంబ్లీలో ప్రస్తావించడంతో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మంత్రి అచ్చంన్నాయుడు స్పందిస్తూ వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్ధరణ అంశం తమ దృష్టిలో ఉందని ఆ సమస్య పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో తమ సమస్యలపై గళం విప్పడంతో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ అధ్యక్షులు క్రాంతికుమార్, అనంతపురం ప్రధాన కార్యదర్శి ముత్యాలు వాల్మీకి, ఏపివిబిస్ మాజీ జాయింట్ సెక్రెటరీ కేశవ, అర్బన్ అధ్యక్షుడు కుళ్లాయప్ప, పోతులయ్య, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

మంత్రితో కలిసి వివాహ వేడుకలకు హాజరవుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

వివాహ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

విజయవాడలోని కానూరులోని విఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పెనమల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి గురువారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరై నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

GUNTAKAL MUNICIPALITY
e procurement Short Tender Notice

S. No	e -Tender Notification No	No of Works	Estimate Cost in Lakhs
1	23/2024-25/GENERAL FUNDS/E3 dated : 06.03.2025.	2	Rs.10.00

Further details can been seen at e-procurement market place i.e., *www.tender.apeprocurement.gov.in*

Sd/- Commissioner, Guntakal Municipality.

ప్రధానమంత్రి చొరవతోనే "ఆయుష్ ఆకర్ష్" ప్రారంభం...!

ప్రపంచ దేశాలన్నీ మన సాంప్రదాయ వైద్యాన్ని పాటిస్తున్నాయి. శాసనసభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రస్తావన...!

ధర్మవరం, మార్చి 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖల మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రధానం మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన "ఆయుష్ ఆకర్ష్" పథకం ప్రస్తావన తీసుకువచ్చారు.తరతరాలుగా మునులు, ఋషులు వారి అనుభవాలని రంగరించి మేళవించి మనకు అందించిన అద్భుతమైన సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదం, హోమియో వైద్యమని వీటిని గుర్తించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ "ఆయుష్ ఆకర్ష్" పథకం ద్వారా ప్రజలకు వైద్య సేవలు నిర్వహించేలా ప్రత్యేకంగా ప్రారంభించారని అసెంబ్లీలో ప్రస్తావించారు.ప్రపంచం లోని 46 దేశాలలో ఈ సాంప్రదాయ వైద్యం పాటిస్తున్నారని మం త్రి సత్య కుమార్ యా దవ్ అన్నారు.యోగా ప్రాముఖ్య త గురించి ప్రపంచ దేశాలు తెలుసుకుని ప్రతి ఏడాది జూన్ 21 తేదిన, 121 దేశాల లో యోగా దినం గా ఆయా దేశాల ప్రజలు జరుపుకుంటు న్నారన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 06 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని కలెక్టరేట్ దగ్గర ఉన్న బాలసదన్ నుంచి ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించా లన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్, మెప్మా, డిఆర్డీఏ, సెర్ప్, పోలీస్, సమగ్ర శిక్ష, తదితర శాఖల పరిధిలో మహిళలకు అందిస్తున్న లక్పతి దీదీ, లైవ్లీ హుడ్ యూనిట్లు, బ్యాంక్ లింకేజీ, ఉన్నతి, పీఎంఈ జిపి, పీఎం విశ్వకర్మ కింద యూనిట్లు, రుణాల మంజూరు, గ్రౌండింగ్ చేయడం, మెప్మా, ప్రేరణ సఖీ, శక్తి యాప్, అనంత ఆత్మరక్షణ, 112 కాల్ సెంటర్, తదితర అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేపట్టాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లాలో నిర్వహించే కార్యక్ర మంలో పాల్గొంటుండగా, సీఎం కార్యక్ర మాన్ని లైవ్ స్ట్రీమింగ్ పెట్టాలని, ఇందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహిళల సమీకరణ చేయాలని, వారికి బ్రేక్ ఫాస్ట్, లంచ్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, ఎల్డిఎం నర్సింహారావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విద్యుత్ కర్మాగారం అదానికి వరం చుట్టుపక్కల గ్రామాల రైతుల పాలిట శాపం

నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం చెల్లించాలి - సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ భూపాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న

తాడిమర్రి మార్చి 6,(ప్రభాతవార్త)

తాడిమర్రి మండల పరిధిలోని దాడి తోట చిల్ల కొండయ్య పల్లి పెద్దకోట్ల గ్రామాల సమీపంలో నిర్మిస్తున్న అదాని విద్యుత్ కర్మాగారం నిర్మాణం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికి అందక వారి జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడ్డా యని విద్యుత్ కర్మాగారం నిర్మాణంతో ఆ ప్రాంతంలో నెలకొన్న దుమ్ము ధూళి ప్రభావంతో పంటలు కోల్పోయిన ప్రతి రైతుకు తగిన నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి రాంభూపాల్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. గురువారం మండలంలో పర్యటించిన సిపిఎం నాయ కులు ఆదాని విద్యుత్ కర్మాగారం వల్ల దెబ్బతిన్న అరటి, చిని, దానిమ్మ, టమోటా తదితర పంటలను పరిశీలించి బాధిత రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులు అరవింద్‌రెడ్డి వైసీ కృష్ణారెడ్డి కే శ్రీనివాసరెడ్డి కే పద్మావతి రఘు నందన్ రెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి చిన్న సుబ్బారెడ్డి పెద్ద సుబ్బారెడ్డి తదితరులు సిపిఎం నాయకుల వద్ద తమ కష్టాలను చెప్పుకుని ఆవేదన చెందారు.

లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి బోర్లు వేయించి పంటలు సాగు చేయడం జరిగిందని పంటలు చేతికి అంది వచ్చే సమయంలో పవర్ ప్లాంట్ నిర్మాణం వల్ల పళ్ళతోటల్లో దుమ్ము ధూళి నిండుకొని పంటలు పాడై పోయాయని వాపోయారు. చేతికి అంది వచ్చిన పంటలను కొనేందుకు ఏ ఒక్కరూ ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పవర్ ప్లాంట్ నిర్మాణంలో భారీ పేలుళ్ల శబ్దాలకు భూగర్భంలో కుదుపులు వచ్చి బోరు బావులు ఉన్నపలంగా ఎండి పోతున్నాయని కన్నీరు మున్నీర య్యారు. రైతుల గోడు స్వయం గా తెలుసుకున్న సిపిఎం నాయకులు చలించి పోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ నిర్మాణం వల్ల బోరు బావులు ఎండిపోయి మరియు పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులకు సిపిఎం ఎల్లవేళలా అండగా ఉంటుందని నష్టపరిహారం చెల్లించే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత రైతుల పక్షాన త్వరలో జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యను తెలియజేస్తామని అన్నారు. ఇప్పటికైనా ఆదాని పవర్ ప్లాంట్ యాజమాన్యం స్పందించి బాధిత రైతులకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో బాధిత రైతులతో కలిసి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీని యర్ నాయకులు ఖీ.బీ బాషా, ఆదినారాయణ, కదిరప్ప, నాగార్జునతో పాటు పెద్ద ఎత్తున బాధిత రైతులు పాల్గొన్నారు.

ఎండిపోయిన బోరు బావిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

పవర్ ప్లాంట్ వలన దెబ్బతిన్న అరటి తోటను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

చిత్తడి నేలలను బాధ్యతగా పరిరక్షించాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి

చిత్తడి నేలలు పరిరక్షించుకోవాలి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోనే మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు తడి భూముల పరిరక్షణ నిర్వహణపై అంశంపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ టీ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఎస్ఎసి) ప్రకారం మన జిల్లాలో 1349 చిత్తడి నేలలు ఉన్నాయని, సుప్రీమ్ కోర్ట్ అనుసారం చిత్తడి నేలల పరిరక్షణ మరియు నిర్వహణ నియమాలు 2017 ప్రకారం చిత్తడి నేలలను గుర్తించి వాటిని భవిష్యత్తులో పరిరక్షించి పరిపాలించుటకు జిల్లాలో వివిధ శాఖల సహకారం అందించ వలసినబాధ్యత మీ పైన ఉన్నదన్నారు. మండలాల వారీగా అందుబాటులో ఉన్న చిత్తడి నేల డేటాను వేరు చేసి, ఉన్న డేటాను ధృవీకరించాలని డీఎఫ్ఓ కి సూచించారు.మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, కమిటీ సభ్యులు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, ఏఈఈ ఇరిగేషన్, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ , ఈ ఓ ఆర్ డిలు ఉండాలని తెలిపారు. నీటి పారుదల శాఖ ఇంజ నీర్లు, మండల తాహసిల్దార్లు సంయుక్త పర్యవేక్షణ లో మ్యాప్‌లను సిద్ధం చేయా లని తెలిపారు ఆర్డీవోలు మండల బృందంతో సమన్వ యం చేసుకుని ప్రక్రియను పర్యవేక్షించాలి పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవోలు సువర్ణ, శర్మ, ఆనంద్, మహేష్, డిపిఓ సమత, ల్యాండ్ అండ్ సర్వే ఏడి,విజయశాంతి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు యామిని సరస్వతి, గుర్రప్ప, శ్రీనివాసులు రెడ్డి మరియు సబ్ డి ఎఫ్ ఓ ఆనంద్ అలాగే ఎస్ ఇ ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

జెఎన్‌టియు అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి కీలకమే

- ఆప్కాస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, మార్చి 6 ప్రభాతవార్త

జెఎన్‌టియు అభివృద్ధిలో ప్రతి స్థాయిలోని ఉద్యోగి కీలకమేనని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ వైస్ ఛాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన సుదర్శన్‌రావును, జేఎన్‌టియుఏ, ఆర్యభట్ట ఆడిటోరియంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి స్నేహపూర్వక వాతావరణంలో ప్రతి ఒక్కరు, సహాయ సహకారాలు అందించుకుంటూ పని చేయానలి సూచించారు. ఆప్కాస్ ఉద్యోగుల సమ స్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. జెఎన్‌టియుఏలో ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో ఉండాలని, సూచించారు. అవకా శాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాల ని సూచించారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. జెఎన్‌టియుఏలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉద్యోగుల అసోషి యేషన్ ప్రాముఖ్యత తెలుసునని వారి సమస్యలను ఎప్పుడైనా తమ దృష్టికి తీసుకురావచ్చునని సూచించారు. ఈ సందర్భంగా ఆప్కాస్ యూనియన్ నేతలు తమ సమస్యలపై జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావుకు వివరించారు. అనంతరం జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు వారు మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో ఆప్కాస్ అసోషియేషన్ అధ్య క్షులు శిరీష్‌రెడ్డి, కార్యదర్శి వెంకటరాముడు, కోశాధికారి రహంతుల్లా, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, సహాయ కార్యదర్శి సాయినాథ్, కన్వీనర్ దివాకర్ తోపాటు కమిటీ సభ్యులు వెంకటరాముడు, మధుసుధన్‌రెడ్డి, పవన్‌కుమార్, ఉద్యోగులు జగన్‌మోహన్‌రెడ్డి, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు విసిని సన్మానిస్తున్న ఆప్కాస్ ఉద్యోగులు

శ్రీనివాస్‌హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

ముందస్తు పథకం ప్రకారమే భారతి హత్యహత్యలో పాల్గొన్న మృతురాలి తండ్రి,బావ - వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి శ్రీనివాస్

గుంతకల్లు,మార్చి 6,ప్రభాతవార్త

పరువు హత్యకు బలైన తుపాకుల భారతి కేసులో ముద్దాయిలను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ముందస్తు పథకం ప్రకారమే భారతిని హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. హత్యలో తండ్రి తుపాకుల రామాంజనేయులుతో పాటు మృతురాలి బావ గందోడి మారుతి పాల్గొన్నట్లు తెలిపారు.ఈ మేరకు గురువారం సాయంత్రం కసాపురం పోలీస్ స్టేషన్ ఆవరణంలో డిఎస్పీ శ్రీనివాస్ మీడియాకు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన రామాంజనేయులు చివరి కూతురు భారతి, అదే ప్రాంతానికి చెందిన గొల్ల కులానికి చెందిన మల్లికార్జున కుమారుడు యశ్వంత్ లు గత ఐదేళ్లుగా ప్రేమించుకున్నారు. కులాలు వేరు కావడంతో వీరి ప్రేమ ఇష్టంలేని భారతి తండ్రి రామాంజనేయులు ఆమెను పలుమార్లు మందలించాడు.అయినా భారతి యశ్వంత్ తో మాట్లాటం మానలేదు.దీంతో తన మాట వినడం లేదనే కోపంతో భారతిని ఎలాగైనా మట్టుపెట్టాలని ముందస్తు పథకం పన్నాడు. తన పెద్ద అల్లుడు మారుతికి విషయం చెప్పి ఈనెల 1న మధ్యాహ్నం తమ ఇంటి వద్ద నుండి భారతిని ఆటోలో ఎక్కించు కొని ఆమెకు సంబంధించిన పుస్తకాలు,సర్టిఫికెట్లు,ఆధార్ కార్డు తీసుకొని మండల పరిధిలోని కసాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తిక్కస్వామి దర్గా దగ్గరికి తీసుకెళ్లారు.యశ్వంత్ తో ప్రేమను మర్చిపోవాలని కో రారు. మాట వినకపో యేస రికి కోపోద్రేకులైన ము ద్దా యిలు అక్కడున్న వేపచె ట్టు కొమ్మకు ఉరి వేసి హత్య చేశా రు. అనంతరం మృతదే హాన్ని కిందకు దింపి ఒంటిపై పుస్త కాలు, సర్టిఫికెట్లు, ఆధార్ కార్డుతో పాటు వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పం టించారు. మృతదేహం పూర్తిగా కాలిపోయాక అక్కడి నుండి పరారయ్యారు.కేసులో ప్రతిభ కనబరిచిన రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై టి పి వెంకటస్వామి,హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్,కానిస్టేబుళ్లు జాఫర్,కిషోర్ కుమార్,భూపతి,రాఘవేంద్ర, నాగేశ్వరరావు,అంజి, నూర్ అహమ్మద్, దివాకర్లను డి.ఎస్.పి అభినందించారు.

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ

మహర్షి వాల్మీకీ విగ్రహ ప్రతిష్టాపన

డి.హిరేహాళ్, మార్చి 06 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకీ సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకీ విగ్రహ పునరుద్ధరణ ప్రతిష్టాపన గావించారు. గురు వారం పట్టణంలోని కోటలో మారెమ్మ దేవాలయం వద్దనున్న వాల్మీకీ కళ్యాణ మండపం ఆవరణలో అధ్యక్షుడు బండి, ఎమ్మె ల్యే తనయుడు కాలవ భరత్, ఆ సేవా సమితి ఉపాధ్య క్షుడు మలకన్న, ఉప కార్యదర్శి నారాయణస్వామి, సభ్యులు, మిత్రు లతో కలిసి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అధ్యక్షులు, సభ్యులు అర్చకుల మంత్రో చ్చారణ, వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు అనంతరం మహర్షి విగ్రహమును ఆవిష్కరించి వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ తదితర అంశాలపై నినాదాలు చేశారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఆయన కార్యక్రయంకు హాజరైన వారందరితో కలిసి వాల్మీకీ కళ్యాణ మండ పం పునరుద్ధరణ పనుల ను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేస్తే కళ్యాణ మ్డపం ప్రారంభోత్స వం చేసుకోవచ్చని సభ్యులకు తెలిపారు. కార్యక్రమం హాజరైన వారందరికీ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆ సేవా సమితి న్యాయ సలహాదారులు రవీంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయ వెంకటేశులు, బోయ పాటి ప్రకాష్, ఆ సేవా సమితి ఉపకార్యదర్శిలు పైతోట రఘు, సం జీవ, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, ట్రాక్టర్ తిప్పేస్వామి, తిప్పయ్య, సిద్దలింగప్ప, తిప్పేస్వామి, పైతోట ముత్తయ్య, రాయుడు, పైతోట అంజి, ముద్దుల రామంజి, హనుమంతరాయుడు, లాలు స్వామి, మిత్రులు పైగిరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురు మాల్ శ్రీనివా సులు, విశ్రాంతి ఉద్యోగి గొల్లగోపాల్, లక్ష్మీనారాయణ, హమాలి యూనియన్ సభ్యులు నాగరాజు, బండి గొల్ల నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

వాల్మీకీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ ంలో నినాదాలు చేస్తున్న దృశ్యం

విగ్రహ ప్రతిష్టాపన అనంతరం అధ్యక్షు లు బండి తదితరులను సన్మానిస్తున్న దృశ్యం

ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి : సిపిఐ

అనంతపురం మార్చి 6 ప్రభాతవార్త ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీ ని తక్షణమే అమలు చేయాలని సిపిఐ నగర సమితి డిమాండ్ చేసింది. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట వందలాదిమంది తో ధర్నా నిర్వహించి అనంతరం అధికారులకు అర్జీలు అందజేశారు. అనంతరం సిపిఐ నగర సమితి కార్యదర్శి ఎన్. శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి సీ జాఫర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మూడు సెంట్లు ,పట్టణాల్లో నగరాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలన్నారు . గత వైసిపి ప్రభుత్వం 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు పేరు మీదుగా పట్టా కాగితాలు ఇచ్చారు జగనన్న కాలనీలో ఎక్కడ నిర్మాణం జరగలేదు గత టిడిపి ప్రభుత్వ ం ఇప్పటి అధికార ప్రభుత్వం 80,90 శాతం టిడ్కో ఇల్లు పూర్తి చేసినప్ప టికీ అప్పజెప్పడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమైనాడు. ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణా ల్లో నగరాల్లో రెండు సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారు హామీ ఇచ్చారన్నారు. అయితే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గతంలోఇసుక ఇటుక ఇనుము కంకర సిమెంటు ధరలు పెరిగినందువల్ల అదనంగా లక్ష రూపాయలు,ఐదు లక్షల రూపాయలు ఇవ్వా లని ప్రతిపాదన చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడు ఎన్ డి ఏ ప్రభుత్వం క్యాబినెట్లో జనవరి 17 ఆమోదం తెలిపారు జనవరి 28 మార్గదర్శకాలు నిర్దేశించారు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మం త్రి అనగాని సత్యప్ర సాద్ పై డిమాండ్‌ను అంగీ కరి స్తూ అమలు చేయడా నికి శ్రీకారం చుట్టడానికి ప్రయ త్నంలో భాగంగా పత్రికా ప్రకటన కూడా విడుదల చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కుటుంబాలకు మెట్ట భూమి అయితే 5 ఎకరాలు, మాగాని అయితే రెం డున్నర ఎకరాలు తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి భూములు కేటా యిస్తామని ప్రకటించడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ స్వాగతిస్తున్నదని, అయితే వీటిని తక్షణం అమల్లోకి తీసుకు రావా లని ఆయన డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సి .మల్లికార్జున, నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, సహాయ కారదర్శులు బి.రమణయ్య, కె.అల్లి పీరా, కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, ఎల్లుట్ల నారాయణ స్వామి,చాంద్ బా షా, గాదిలింగప్ప, మున్నా, సూర్యనారాయణ, ఖాజా హుస్సేన్, టీవీ టవర్ శ్రీనివాసులు, వరలక్ష్మి, జయలక్ష్మి, జానకి శ్రీనివాసులు, రాజు, నాగప్ప, లక్ష్మీనారాయణ, మంజునాథ్ ,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ముగ్గుల పోటీలు నిర్వహించిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత్రి పెరుమాళ్ళ మమత రెడ్డి - ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు అంబరాన్నంటిన సంబరాలు.

అనంతపురం,
మార్చి 6, (ప్రభాతవార్త బ్యూరో)

అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు సందర్భంగా పామిడి మండలం గజరాం పల్లి గ్రామంలో ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలలో ముగ్గుల పోటీలు గురు వారం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత్రి పెరుమాళ్ళ మమతా రెడ్డి ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలలో వ్యాలీ గ్రీన్ గార్మెం ట్ పరిశ్రమలలో ఉన్నటువంటి మహిళలు చాలా ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసి వారి ప్రదర్శన చాటుకున్నారు. పెరు మాళ్ళ మమతారెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి చేయూ తనందించాలన్న ఉద్దేశంతో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు. మహిళలు ఆర్థిక స్వల ంబము అవలం బించి ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు తన కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సందర్భంగా మూ డు రోజుల పాటు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చదువుకున్న వారికి చదు వు రానివారికి కూడా వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలలో ఉద్యోగ అవకా శాలు ఉన్నాయన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు ఇక్కడ వచ్చి ఉద్యోగం చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మహిళలు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ, పి4 సర్వేలను పూర్తిస్థాయిలో చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 06 ప్రభాతవార్త

జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వే, పి4 సర్వేలను పూర్తిస్థాయిలో చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం జి.ఎస్.డబ్ల్యు,ఎస్ అంశాలు, ఎంఎస్ఎంఈ సర్వే, పి4 సర్వే, తదితర అంశాలపై ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, డీఎల్డీఓలు, ఎంపీడీఓలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని, ఇందుకోసం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు మానిటర్ చేయాలని, వేగవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఉన్న పి4 సర్వేను పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు పూర్తిస్థాయిలో బయోమెట్రిక్ అటెండెన్స్ 100 శాతం నమోదు వేయాలని ఆదేశించారు. బయో మెట్రిక్ అటెండెన్స్ తక్కువ ఉన్న మండ లాలు వెంటనే పురోగతిలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జి.ఎస్.డబ్ల్యు. ఎస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

రాష్ట్ర అర్ అండ్ బి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి గురువారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీశ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ పరిధిలోని శింగనమల మరవకొమ్మ రోడ్డును జాతీయ రహదారితో కలిపే విషయమై మంత్రితో చర్చించారు. అలాగే మరువకొమ్మ వద్ద బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని, గతంలో వరదలు